క్లుప్తంగా

సంక్షేమ ఫలాలే సీఎం జగన్‌కు రక్ష



కోపల్లెలో సర్టిఫికెట్లు అందజేస్తున్న పీవీఎల్, అధికారులు

కాళ్ల : ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి రక్షగా నిలుస్తాయని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ ధీమా వ్యక్తం చేశారు. మండలంలోని కోపల్లే, దొడ్డనపుడి గ్రామాల్లో శనివారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడంలో జగనన్న సురక్ష కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం, అర్హులకు సంక్షేమ పథకాలు అందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కులమత, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యం అని అన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నియోజకవర్గంలో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. దొడ్డనపూడి, కోపల్లె గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. కోపల్లె గ్రామంలో నూతన దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు కానున్నట్లు పీవీఎల్ తెలిపారు. దొడ్డనపూడి, కోపల్లె గ్రామాల్లో ఆర్డీవో దాసిరాజు పర్యటించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, మండల ప్రత్యేక అధికారి కే కిషోర్‌కుమార్, తహసీల్దార్ కృష్ణారావు, ఎంపీడీవో స్వాతి, పార్టీ నాయకులు దంతులూరి కోటేశ్వరరాజు, మంతెన రామ్‌కుమార్ రాజు, గుండా సాయి, కొల్లి రామకృష్ణ, యిర్రింకి వీర రాఘవులు, వీరమల్లు గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం



పెద అమిరంలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయం

కాళ్ల : కాళ్ల మండలం పెద అమిరం గ్రామంలో నియోజకవర్గస్థాయిలో నూతనంగా నిర్మించిన వైఎస్సార్ సీపీ క్యాంప్ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నారు. నియోజవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రాష్ట్రీయ రహదారిని అనుకుని పెదఅమిరం గ్రామంలో నూతన కార్యాలయం నిర్మించారు. ఈ కార్యాలయాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషేన్ రాజు, మాజీ మంత్రులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు, పేర్ని నాని, ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, నియోజకవర్గ పరిశీలకులు రైతు సూర్య ప్రకాష్‌రావు, మేడిది జాన్సన్, గోకరాజు రామరాజు, పాతపాటి శ్రీనివాసరాజు హాజరవుతారని తెలిపారు. ప్రముఖుల చేతుల మీదుగా కార్యాలయం ప్రారంభించినట్లు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరవుతారని స్పష్టం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: మండలంలోని కొవ్వాడ అన్నవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం 11 కేవీ విద్యుత్ వైర్లపై వార్షిక మరమ్మతులు, చెట్లు, కొమ్మలు తొలగించే నిమిత్తం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీర్ అహ్మద్‌ఖాన్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నరసింహపురం, ఉండి రోడ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఏరియాకు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

సాక్షి, భీమవరం: పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని, ఆయన మలుచేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల్లో అన్నివర్గాల ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్నారని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. శనివారం రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలోని గునుపూడిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి మోషేనురాజు పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖరరెడ్డి బాటలోనే ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పయనిస్తున్నారన్నారు.



ఉండిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, పార్టీ నాయకులు



గునుపూడిలో నివాళులర్పిస్తున్న శాసన మండలి చైర్మన్ మోషేన్‌రాజు

చిరస్మరణీయుడు వైఎస్సార్

భీమవరం అర్బన్: జలయజ్ఞం, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ ఇలా వ్యవసాయ రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి రైతుల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని సీనియర్ నాయకులు అల్లూరి కృష్ణంరాజు, వెంప సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణంరాజు అన్నారు. భీమవరం మండలంలోని వెంపలో రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో దాట్ల శ్రీనివాసరాజు, కలిదిండి అప్పలరాజు, సానబోయిన సత్యనారాయణ, భూపతి సాంసోను, చిలకపాటి ఆదాము పాల్గొన్నారు. తుందుర్రులో జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, సర్పంచ్ ఆరేటి వీరాస్వామి నాయుడు ఆధ్వర్యంలో, చినఅమిరంలో గొట్టుముక్కల పద్మరాజు, చిల్లి ముంతల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ జయంతిని నిర్వహించారు.

వీరవాసరంలో..

వీరవాసరం: డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా వీరవాసరం మండలంలో వాడవాడల జయంతి వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. వీరవాసరంతో పాటు రాయకుదురు, కొణితివాడ, గవరపాలెం, ఉత్తర పాలెం, బలుసుగొయ్యిపాలెం, తోకలపూడి, చింతలకోటి గరువు, మత్స్యపురి, వద్దుగూడెం, మత్స్యపురి పాలెం, నందమూరి గరువు, నేలపోగుల, మడుగు పోలవరం, నౌడూరు, అండలూరు, తోకలపూడి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, నూకల కనకారావు, పోలిశెట్టి సత్యనారాయణ, మానుకొండ ప్రదీప్ కుమార్, గెద్దం భారతి, గెద్దం భాస్కరరావు, చికిలే మంగతాయారు, కడలి ధర్మారావు పాల్గొన్నారు.

మహానేతను మరువలేం

సాక్షి, భీమవరం: ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేయడంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిది అందవేసిన చేయని అందువల్లనే వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంకేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేసి అధికారం చేపట్టిన తరువాత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల పక్షపాతిగా రాజశేఖరరెడ్డి అందించిన పాలనకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగుతున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, రేవూరి గోగురాజు, తోట భోగయ్య, కోడే యుగంధర్, బలే ఏసుబాబు, నల్లం రాంబాబు, గాదిరాజు తాతరాజు, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, పాలపర్తి జోనా, కోడే విజయలక్ష్మి పాల్గొన్నారు.

కాళ్ల : ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రజా సంక్షేమ పథకాలతో తెలుగు రాష్ట్ర ప్రజల గుండెల్లో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలోని వైఎస్సార్ కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీఎల్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించి వారు ఉన్నత శిఖరాలు అధిరోహించేలా చేశారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్నవారికి ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఒక్క పైసా కూడా ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యాన్ని అందించిన మహనీయుడు అని కొనియాడారు. జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న విజయ రామకృష్ణంరాజు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, గ్రామ సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, నాయకులు జవ్వాది సత్యనారాయణ, బిరుదుగడ్డ గంగాధర్, వీరమల్లు బోసు, జవ్వాది కిషోర్, దండు వెంకట కృష్ణంరాజు, పెనుమత్స రంగరాజు, బిరుదు గడ్డ రమేష్, తానంకి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాళ్ళలో సొసైటీ అధ్యక్షులు సుంకర భోగేశ్వర ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు

వైఎస్సార్ ఆశయసాధకుడు జగన్‌మోహన్‌రెడ్డి.

ఉండి : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధకుడు ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు ఆధ్వర్యంలో ఉండి పోలీస్ స్టేషన్ ప్రక్కన గల వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. పీవీఎల్, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇదుకూరి శ్రీహరినారాయణరాజు, జడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, రణస్తుల మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, రాష్ట్ర డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు, కొత్రపాటి అనిత, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కరిమెరక చంద్రరావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. గ్రామపార్టీ అధ్యక్షుడు కరిమెరక మల్లిఖార్జున, గలావిల్లి ధనుంజయ, కమతం బెనర్జీ, జీ సుందర్‌కుమార్, కె.శివనాగరాజు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ తాటిపట్టి పెదవీరప్ప, అంగర రాంబాబు, బడుగు బాలాజీ, రాయి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెట్టిన వివిధ అభివృద్ధి పథకాలతో బడుగు బలహీన వర్గాల గుండెల్లో నిలిచిపోయారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంతెన యోగేంద్ర కుమార్ (బాబు) అన్నారు. వైఎస్సార్ జయంతి వేడుకలు బాబు ఆధ్వర్యంలో కోరుకొల్లు ఘనంగా జరిగాయి. వృద్ధులకు వికలాంగులకు, పేదలకు పండ్లు, రొట్టెలు పంచారు. కోరుకొల్లు ఉప సర్పంచ్ చంటి రాజు, గొట్టుముక్కల తిరుపతిరాజు, కె.సూరిబాబు, సంబలదీవి చంటి, మాదాసి శివరామకృష్ణ, జల్లి వెంకటరమణ పాల్గొన్నారు.

పేదలపక్షపాతి వైఎస్సార్

పాలకోడేరు : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కారణజన్ముడని, పేదల పక్షపాతి అని యువజన విభాగం మండల అధ్యక్షుడు పెన్మెత్స వెంకటరాజు (బాబు) అన్నారు. పలు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోగల్లులో గ్రామ పార్టీ అధ్యక్షుడు పంపన శ్రీను ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పంపన శ్రీను, ఎంపీటీసీలు కాటూరి శాంతకుమారి, పెన్మెత్స వెంకటలక్ష్మి పెన్మెత్స సీతారామరాజు, శివకోడు హనుమంతరావు, గుండుగొల్లు నిరీక్షణ రావు, సంకు సత్తిబాబు, వీరమల్లు అశోక్, చిల్లా రత్నరాజు, కడిమి కుమార్, కొండేటి రాజేష్, ఉన్నమట్ల సంపత్ రావు పి నరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

పేదల హృదయాల్లో చెరగని ముద్ర వైఎస్సార్

సాక్షి, భీమవరం: ప్రజాసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేయడంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డిది అందవేసిన చేయని అందువల్లనే వైఎస్సార్ ప్రజల గుండెల్లో చెరగని ముద్రవేసుకున్నారని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా శనివారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంకేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి ప్రజల కష్టాలను స్వయంగా తెలుసుకోవడానికి రాష్ట్రమంతా పాదయాత్ర చేసి అధికారం చేపట్టిన తరువాత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి మాట్లాడుతూ ప్రజల పక్షపాతిగా రాజశేఖరరెడ్డి అందించిన పాలనకు అనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, రేవూరి గోగురాజు, తోట భోగయ్య, కోడే యుగంధర్, బలే ఏసుబాబు, నల్లం రాంబాబు, గాదిరాజు తాతరాజు, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, పాలపర్తి జోనా, కోడే విజయలక్ష్మి పాల్గొన్నారు.



భీమవరంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

రైతుల కోసం నిరంతరం శ్రమించిన మహానేత

ఆకివీడు : పేదల హృదయాల్లో వైఎస్సార్ కుటుంబం సుస్థిర స్థానాన్ని పొందిందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు అన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని శనివారం స్థానిక ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పీవీఎల్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలు, రైతుల కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, నగర పంచాయతీ వైస్ చైర్మన్లు వంగా జ్యోత్స్న, పుప్పాల పండు, కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, నంద్యాల సీతారామయ్య, అంబటి రమేష్, మోరా జ్యోతి, షేక్ హుస్సేన్, కిల్లి రామకృష్ణ, శిరపు శ్రీనివాస్, గాలి సామ్రాజ్యం, పళ్లెం అరుణ కుమారి, జీ.ధనరాజు, జోగి నాగరాజు, కొట్టు మాణిక్యాలరావు, కుర్నెళ్ల పాలు, తోట శివాజీ, పాగొల్లు రాజు, కేశిరెడ్డి దిలీప్, పాలిపిరెడ్డి కనకదుర్గ, అన్యెం కృష్ణ, ఎండీ.మాబూ, పలువురు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. చినకాపవరంలో వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.



ఆకివీడు : చినకాపవరంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు



వీరవాసరంలో వైఎస్సార్ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



వెంపలో రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



కాళ్ల: వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న పీవీఎల్ తదితరులు



పాలకోడేరు : కోరుకొల్లులో బ్రెడ్ పంపిణీ చేస్తున్న మంతెన యోగేంద్ర కుమార్ (బాబు)

వలంటీరు వ్యవస్థతో బాధ్యతగా సేవలు



నాలుగో వార్డు సచివాలయం వద్ద సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మానస పుత్రిక వలంటీర్ల వ్యవస్థ ఎంతో బాధ్యతగా పనిచేస్తుందని, ముఖ్యంగా భీమవరంలో వలంటీర్లు ఉత్సాహంతో ప్రజలకు సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని 4, 16, 30 వార్డులలో జరిగిన జగనన్న సురక్ష సభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం పట్టణంలోని ఐదవ వార్డు శ్రీలంకలో రూ.30 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొటిపల్లి బాబు, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గూడూరు ఉమాబాల, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, గాదిరాజు తాతారాజు, కోడే యుగంధర్, గంటా సుందర్ కుమార్ పాల్గొన్నారు.

వ్యాపార స్టాల్స్ పరిశీలన

భీమవరం(ప్రకాశం చౌక్): ప్రతి మహిళ కూడా ఆర్థికంగా బలోపేతం కావాలని కోరుకుంటున్నానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక త్యాగరాజు భవనంలో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలు తయారుచేసిన వస్తువుల విక్రయాలకు సంబంధించి అర్బన్ మార్కెట్ ను ఏర్పాటు చేశారు. ఈ మార్కెట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ డ్వాక్రా మహిళలు ఏర్పాటు చేసిన వ్యాపార స్టాల్స్‌ను ఆయన పరిశీలించి డ్వాక్రా మహిళలతో వ్యాపారాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మెప్మా జిల్లా ఐబీ జి.పార్వతీ, జిల్లా ఎల్‌హెచ్ సీహెచ్ మోహన్, సీఎంఎం సీహెచ్ నానిబాబు, ఏఎంసీ చైర్మన్ కొటిపల్లి బాబు, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, తోట భోగయ్య, కామన నాగేశ్వరరావు, నల్లం రాంబాబు, ముద్దల కరణ్‌కుమార్ పాల్గొన్నారు

రైతుల సంక్షేమమే లక్ష్యం

సాక్షి, భీమవరం: రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని రైతు దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో భీమవరం మార్కెట్ యార్డ్ లో రూ.95 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ను శనివారం రాత్రి ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వరి రైతులను, ఆక్వా రైతులను ఆదుకునే దిశగా ప్రతి నియోజకవర్గంలో వైయస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడీ జెడ్.వెంకటేశ్వరరావు, మత్స్యశాఖ జేడీ ఆర్వీఎస్ ప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, రాష్ట్ర క్రిస్టియన్, మైనార్టీ సెల్ చైర్మన్ మేడిది జాన్సన్, గొలగాని సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు పాల్గొన్నారు.

ఉండిలో వెటర్నరీ ల్యాబ్ ప్రారంభం

ఉండి : డాక్టర్ వైఎస్సార్ నియోజకవర్గస్థాయి పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను శనివారం ఉండిలో ఎమ్మెల్యే మంతెన రామరాజు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను ఉండిలో ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్‌లో పశువుల పేడ, రక్తం, పాలు, మూత్రం, చర్మవ్యాధులు, యాంటీబోటిక్ పరీక్షలు నిర్వహించి పశువుల ఆరోగ్య వివరాలు తెలియపరుస్తారు. ప్రారంభోత్సవంలో జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, సర్పంచ్ కమతం సౌజన్య, రణస్తుల మహంకాళి, వెటర్నరీ ఏడీ జవహర్ హుస్సేన్, ఏడీఏలు కే జనార్ధన్‌రావు, టీ శ్రీదేవీ, డాక్టర్లు టీ హేమ, కే భార్గవి తదితరులు పాల్గొన్నారు.

కేవీకేలో రైతు దినోత్సవం

ఉండి : దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారంలోని కృషీ విజ్ఞాన కేంద్రంలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్.మల్లికార్జునరావు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు దాని అనుబంధ రంగాల్లోను రైతులు ప్రావీణ్యత పొందాలన్నారు. డాక్టర్ బీవీ రాజు కళాశాల అధ్యాపకుడు ప్రసాదరాజు మాట్లాడుతూ పుట్టగొడుగులు ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయన్నారు. పుట్టగొడుగుల పెంపకంలో తాను సాధించిన విజయాలను వ్యాపారవేత్త అంగర వెంకటేశ్వరరావు వివరించారు. ఎన్.దెబోరామెస్సియానా, ఎ.శ్రీనివాస్, ఎ.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతలు దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

ఉండి : ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారానికి సిద్ధమైన సమయంలో అది తెలుసుకుని అదే ప్రాంతంలో నిరసన తెలపడం తగదని, టీడీపీ ఎమ్మెల్యే మంతెన రామరాజు చిల్లర రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి బడుగు బాలాజీ శనివారం పత్రికా ప్రకటనలో విమర్శించారు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. దానిలో భాగంగానే ఉండి సంతమార్కెట్ నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు రోడ్డు నిర్మాణానికి పూనుకుంటున్న సమయంలో అది తెలుసుకుని అదే ప్రాంతంలో నిరసన చేపట్టి తమ వల్లే రోడ్డు నిర్మాణం జరిగిందని ప్రజలను మోసం చేయాలని చూడడం టీడీపీ నాయకుల దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. 2014–19 వరకు టీడీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉండి కూడా ఇదే సమస్యను, డ్రెయినేజీ నిర్మాణాన్ని మీరెందుకు చేపట్టలేకపోయారంటూ బాలాజీ ప్రశ్నించారు.